# దసరా వేడుకలపై డిజిటల్ నిఘా..!

- ఐసీసీసీని పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఈఓ
- ఆధునిక సాంకేతికతతో సమన్వయ వ్యవస్థ
- డిజిటల్ బోర్డుల పనితీరుపై పరిశీలన
- అధికారులకు కలెక్టర్ పలు సూచనలు



**(ఇంద్రకీలాద్రి,ఆంధ్రప్రభ) :** విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణను సమన్వయం చేసేందుకు ఏర్పాటు చేసిన సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ శుక్రవారం సందర్శించారు. కొండ దిగువన ఇరిగేషన్ మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో క్షేత్రస్థాయి అధికారులతో నిరంతరం సమాచార మార్పిడికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. డిజిటల్ బోర్డుల పనితీరును సమీక్షించి, వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల మధ్య సమన్వయం, సమాచార చేరవేతకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

# బీజేపి మండల పార్టీ సమావేశం



బీజేపి మండల పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న పంతం గజేంద్ర

**బంటుమిల్లి, అక్టోబర్ 9,(ఆంధ్రప్రభ) :** భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జల్లురి కిరణ్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికల కార్యచరణ గురించి ,మండల పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు ఎలా చేయాలో తెలియజేశారు. కృష్ణాజిల్లా పార్టీ ఇంచార్జ్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి, నియోజకవర్గ ఇన్చార్జి పంతం వెంకట గజేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని భవిష్యత్ కార్యచరణ పై ప్రసంగించారు. అనంత రం ప్రధానమంత్రి మాతృత్వ సంరక్షణ యోజన భాగంగా స్థానిక ప్రభుత్వాసు పత్రిలో జరిగే గర్భిణీస్త్రీల ప్రత్యేక పరీక్షలు వారికి అవసరమైన మందులు పం పిణీ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం గర్భిణీస్త్రీలకు పళ్ళు పంపిణీ చేశారు. బిజెపి నాయకు లు వి ప్రసన్నకుమార్, గుమ్మడి రాజు, కట్ట దుర్గ స్వామి, జోగి రవీంద్ర, పుప్పా ల ఏసుప్రభు కుమార్, కొమ్ము ఏసుబాబు, బోల్ల సముద్రుడు, పంతం మణికంత, సోము సత్య శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి.బి.సి.ఎన్.సి. చర్చి వార్షికోత్సవం

- విశ్వాసం, నిరీక్షణతో ముందుకు సాగాలి వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా సంఘ కాపరి సి.ఎల్. జాన్సన్
- ప్రేమ విందులో పాల్గొన్న సుమారు 3 వేల మంది

**విజయవాడ రూరల్, అక్టోబర్ 9 (ఆంధ్రప్రభ) :** నిడమానూరు గ్రామంలోని నెహ్రూ నగర్‌లో ఉన్న సి.బి.సి.ఎన్.సి. తెలుగు బాప్టిస్ట్ చర్చి ఏడో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉయ్యూరులోని ఐలో బెన్నెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి సి.ఎల్. జాన్సన్ ముఖ్య ప్రసంగికులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జీవితంలో విశ్వాసం, నిరీక్షణను కలిగి ఉండాలని సూచించారు. బైబిల్‌లోని హెబ్రీయు లకు 11:1 వచనాన్ని ప్రస్తావిస్తూ, ఆధ్యాత్మిక విశ్వాసం తో ముందుకు సాగాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ నిరీక్షణను కోల్పోకూడదని సందేశమిచ్చారు. అనంత రం నిడమానూరు నెహ్రూ నగర్ కమిటీ పెద్దలు




సంఘ కాపరి సి.ఎల్. జాన్సన్‌ను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామం తరపున ఏర్పాటు చేసిన ప్రేమ విందులో సుమారు 3 వేల మం ది పాల్గొన్నారు.చర్చి సభ్యులు, కమిటీ పెద్దలు, నిడమా నూరు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అందరి సహకారంతో వార్షికోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా ముగిసిన జెఎన్‌టియుకె అంతర్ కళాశాల సెంట్రల్ జోన్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు

**పెనమలూరు, అక్టోబర్ 9(ఆంధ్రప్రభ) :** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ (జెఎన్‌టియుకె ) ఆధ్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంతర్ కళాశాల సెంట్రల్ జోన్ షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు) టోర్నమెంట్ ఎంపిక ట్రయల్సన్న అక్టోబర్ 7, 8 తేదీల్లో సిద్ధార్ధ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్,డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని వై.వి. రావు సిద్ధార్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో విజయవంతంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి. వీటిలో 26 పురుషుల జట్లు 14 మహిళల జట్లు ఉన్నాయి. అదేవిధంగా, వ్యక్తిగత ఎంపిక ట్రయల్స్లో 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న జట్లు, క్రీడాకారులు తమ అసాధారణ క్రీడా ప్రతిభను, జట్టు సమన్వయాన్ని, క్రమశిక్షణను,పోటీతత్వాన్ని ప్రదర్శించి క్రీడాభిమానులను ఆకట్టుకున్నారు.

**టోర్నమెంట్ విజేతలు మహిళల విభాగం...** ప్రథమ స్థానం: పీఎస్ఎసీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, విజయవాడ ,ద్వితీయ స్థానం: ఎస్.ఆర్. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్, గుడ్లవల్లేరు,తృతీయ స్థానం (సంయుక్త విజేతలు): స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నర్సాపురం తృతీయ స్థానం (సంయుక్త విజేతలు): యూపీఈ, జేఎన్టీయూ కాకినాడ ,పురుషుల విభాగం,.ప్రథమ స్థానం: అమృత సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పరి తాల ద్వితీయ స్థానం సంయుక్త విజేతలు వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజ్ విజయవాడ , తృతీయ స్థానం సంయుక్త విజేతలు నరసరావు పేట ఇంజనీరింగ్ కాలేజ్ , నరసరావు పేట టోర్నమెంటు సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న జట్లు, క్రీడాకారులు, కోచ్ లు, జట్టు మేనేజర్లు, క్రీడాధికారులకు అనుకూలమైన క్రీడా వాతావరణాన్ని కల్పిస్తూ,పోటీలను న్యాయబద్ధంగా నిర్వహించారు. సి ద్ధార్ధ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యకులు ఎం. రాజయ్య, కార్యదర్శి పి. లక్ష్మణరావు, కోశాధికారి వై.ఎస్, వెంకటేశ్వరరావు విజేత జట్లను, పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరినీ అభినందించా రు. భవిష్యత్తులో జరిగే క్రీడా పోటీల్లోనూ వారు మరి న్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. టోర్న మెంట్ ముగింపు కార్యక్రమానికి పలువురు ప్రముఖు లు హాజరయ్యారు. వారిలో సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, డిమ్డ్ టు ది యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.వి. రత్న ప్రసాద్, రిజిస్ట్రార్ డా క్టర్ ఎం. రవిచండి, డిప్యూటీ రిజిస్టార్ ఎం.వి. సాయి బాబు, జెఎన్ టియుకె విద్యార్థి వ్యవహారాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. కృష్ణ మోహన్, జెఎన్ టియుకె స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ క్యామ్ కుమార్, అంతర్ కళా శాల టోర్నమెంట్ల కార్యదర్శి డాక్టర్ జి.పి. రాజు పాల్గొ న్నారు.సిద్ధార్థ అకాడమీ ఫిజికల్ డైరెక్టర్, టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శి శ్రీ పి. రఘు, పిజికల్ డైరెక్టర్ శ్రీమ తి లక్ష్మి సౌజన్య అతిథులు, క్రీడాధికారులు, కోడ్లు, జట్టు మేనేజర్లు, శ్రీకాకారులకు స్వాగతం పలికారు.పి. రఘు మాట్లాడుతూ, టోర్నమెంట్ విజయవంతంగా నిర్వ హించేందుకు సహకరించిన జెఎన్ టియు కె స్పోర్ట్స్ బో ర్డు, పాల్గొన్న విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.క్రీడాకారులందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షించారు. ఈ టోర్నమెంట్ క్రీడాస్ఫూర్తి, జట్టు సమన్వ యం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీతత్వానికి ప్రతీకగా నిలిచి విజయవంతంగా ముగిసింది.


## ప్రకటన

నా క్లయింటు బాలి అనసూయ భర్త శ్రీనివాస్ గారు నివాసం ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ మధురానగర్, డోర్. నెం. 24-28/1-38/25 మనన్ గోపాల్ సింగువీధి-520003 వారి సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కొనుగోలు చేయదలచి ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, దుర్గాపురం డోర్ నెం.24-25-57 గ్రామ కాపురస్థులు అయిన 1. కుప్పా శీతారామయ్యగారి కుమారుడు కుప్పా శివరామకృష్ణ, 2. కుప్పా శివరామకృష్ణ గారి జ్యేష్ట కుమారుడు శ్యామసుందరశర్మ 3. కుప్పా శివరామకృష్ణ గారి ద్వితీయ కుమారుడు వేణుగోపాల్, 4. కుప్పా శివరామకృష్ణ గారి కనిష్ట కుమారుడు శ్రీ కృష్ణ చైతన్య 5. కుప్పా శివరామకృష్ణ గారి కుమార్తె భాగవతుల గౌరాంగ్ గారి భార్య శ్రీమతి రాజ్యలక్ష్మి గారితో ది. 24-07-2026 వ తేదీన నా క్లయింటు బాలి అనుసూయ భర్త శ్రీనివాస్ గారు స్థిరాస్తి విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాయించుకొనియున్నారు. సదరు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి మరియు మరికొంత ఆస్తిని కుప్పా శివరామకృష్ణ గారి తండ్రి గారైన కుప్పా శీతారామయ్యు గారికి కాట్రగడ్డ రఘురామయ్య గారు ది 13-05-1957 వ తేదీన డాక్యుమెంట్ నెం 1587/1957 గా దఖలు పర్చి విజయవాడ సబురిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రరీ చేయించిన రీత్యా వారి స్వాధీన హక్కు భుక్తములతో పన్నులు చెల్లించుకొనుచూ అనుభవిస్తూ, ది. 25/01/1990 వ తేదిన సదరు కుప్పా శీతారామయ్య గారు అన్ రిజిష్టరు వీలునామాను వ్రాసి ది. 08-06-1990 న చనిపోయినారు. దరిమిలా సదరు వీలునామాలోని అంశములు అమలులోకి వచ్చి క్రింది షెడ్యూలు ఆస్తి కుప్పా శివరామకృష్ణ గారు వారి కుటుంబ సభ్యులతో సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో పన్నులు చెల్లించుకొనుచూ అనుభవిస్తూయున్నారు. సదరు కుప్పా శివరామకృష్ణగారు వైద్య ఖర్చుల నిమిత్తం క్రింది షెడ్యూలు ఆస్తిని అమ్మదలచి, నాక్లయింటుతో ఒక స్థిరాస్తి విక్రయ అగ్రిమెంటును వ్రాసుకొనియున్నారు. సదరు క్రింది తెలిపిన షెడ్యూలు ఆస్తిలో ఎవరికైనా హక్కులు గానీ మనోవర్తి తగాయిదాలు గానీ, వారసత్వపు హక్కులు లీన్స్ గానీ మార్ట్గేజస్, కోర్టు ఇంజక్షన్స్, వుండివున్నట్లయితే ఈ ప్రకటన తేదీ లగాయితు వారం రోజుల లోపుల ఈ క్రింది అడ్రస్సు దారునకు తిరుగు రశీదుతో తెలియజేయగలరు. అటుల అభ్యంతరములు రాని ఎడల సదరు క్రింది షెడ్యూలు ఆస్తి నిర్వివాద ఆస్తిగా భావించెదరు. అటుపై వచ్చు క్లయింలు మా క్లయింటుపై బైండు చేయజాలవు. **షెడ్యూలు:** ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని విజయవాడ గాంధీనగర్ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన దుర్గాపురంలో యున్నటువంటిన్నీ ఆర్.ఎస్.నెం.123/1 ఫౌండ్రీ రోడ్డులో 477.76 చ.గ స్థలమునకు పడమటి వైపున 209 చ.గ. స్థలమునకు హద్దులు **తూర్పు :** కుప్పా శివరామ కృష్ణ వారి సంతానము అ.64.2. **దక్షిణం:** ఎ.అప్పారావు ఆస్తి హద్దు అ.33.2. **పడమర :** మున్సిపల్ రోడ్డు అ. 46.10. **ఉత్తరం :** బిఆర్‌టిఎస్ రోడ్డు అ.34.9. ఈ హద్దుల మధ్య గల స్థిరాస్తి చ.గ.209.3 నివేశన స్థలము

**L.V.V.N Bhanu Priya, S.V.Subba Rao**
**J.Jaya Lakshmi, S.R.V.S.S.V Lakshmi**
Advocates, Vijayawada.
G3, 3rd Floor Classic Towers Moghalrajpuram
Vijayawada-520010. Cell: 9441463180



ఇండియన్ బ్యాంక్ | ALLAHABAD

**ఉయ్యూరు బ్రాంచి**
మెయిన్ రోడ్డు, లక్ష్మి టాకీస్ సెంటర్, ఉయ్యూరు, కృష్ణాజిల్లా-521165.

## స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**Notice of sale under Rule 6(2) & 8(6) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, **ఉయ్యూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి.

**ఈ వేలం తేది మరియు సమయం: 28.10.2026, ఉ.11.00 గం. నుండి సా.05.00 గం. వరకు**

**నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి అకౌంట్, విజయవాడ జోన్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001**

**ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 14.10.2026 నుండి 23.10.2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు**

**టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 14.10.2026 నుండి 23.10.2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు**

**ఇ.యం.డి సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 28-10-2026**

**ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1.** శ్రీ మొహమ్మద్ ఆరిఫ్ **ఋణగ్రహీత మరియు తనఖాదారు,** తండ్రి: మొహమ్మద్ కరీముల్లా. **2.** మొహమ్మద్ సల్మా బేగం **సహ ఋణగ్రహీత,** భర్త: శ్రీ మొహమ్మద్ ఆరిఫ్, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం: 502, 5వ అంతస్తు, లక్ష్మీ రెసిడెన్సీ, ఉయ్యూరు, కృష్ణాజిల్లా-521165.

**బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది. 09.10.2026 నాటికి రూ. 21,65,769/- ప్లస్ రియలైజేషన్ తేది వరకు వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు**

**స్థిరాస్తి వివరములు**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు నగర పంచాయతీ, ఉయ్యూరు గ్రామం, ఆర్.ఎస్. నెం. 165/1లో ఉన్న లక్ష్మీ రెసిడెన్సీ అనే పేరు మరియు శైలిలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్డ్ నివాస అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క మొత్తం విస్తీర్ణం 1269 చదరపు గజాలు లేదా 1060.88 చదరపు మీటర్ల నివాస స్థలంలో 22.66 చదరపు గజాలు లేదా 18.95 చదరపు మీటర్ల అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా స్థలంతో పాటు, ఆ కాంప్లెక్స్‌లో నిర్మించబడిన ఐదవ అంతస్తులో 850.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 170 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 30 చదరపు అడుగుల టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో కలిపి, మొత్తం కాంప్లెక్స్‌లోని సాధారణ సదుపాయాలు మరియు సౌకర్యాలలో ఉమ్మడి వినియోగ హక్కులతో సహా అన్ని అనుబంధాలతో సహా పూర్తయిన నివాస ఫ్లాట్ నెం. 502. **ఎ షెడ్యూల్: హద్దులు: తూర్పు:** బజార్, **దక్షిణం:** కోగంటి మల్లికార్జున రావు మరియు పిల్లి మాణిక్యాల రావు మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** వూరా రాధా కృష్ణ మూర్తి గారి ఆస్తి, **ఉత్తరం:** 12 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు వూరా మోహన్ రావు మరియు రాధా కృష్ణ మూర్తి మరియు ఇతర ఆస్తులు. **బి షెడ్యూల్: హద్దులు: తూర్పు:** ఉమ్మడి దారి, **దక్షిణం:** లిఫ్ట్ మరియు ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** దారి. **CERSAI ID : 200017803024**

| | |
|---|---|
| ఆస్తి పై తాకట్టు ఋణభారాలు : లేవు | రిజర్వు ధర: రూ.18,50,000/- |
| ధరావత్తు : రూ.1,85,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- |
| ప్రాపర్టీ ఐడి.నెం: IDIB6580131776 | |

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)

బిడ్డరు దారులు సంబంధిత ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెం.82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com కు ఇమెయిల్‌లో సంప్రదిరచగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు **https://baanknet.com** మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి **PSB Alliance Pvt. Ltd.** ను సంప్రదించండి. హెల్ప్ డెస్క్ నెం: **8291220220.**

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ **https://baanknet.com** నందు సంప్రదించగలరు.

**తేది: 09.10.2026** | **అధీకృత అధికారి, సెల్: 8977708047**
**ప్రదేశము: ఉయ్యూరు** | **ఇండియన్ బ్యాంక్**


Scanned with OKEN Scanner